www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -222 శుక్రవారం 14 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా

### నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు
### -మరోమారు నితీశ్ సిఎం అయ్యేనా




**పాట్నా,నవంబర్ 13 ప్రజావినికిడి,**
దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. **మిగతాది 2లో...**

## మరో డాక్టర్ అరెస్ట్!

### ఎర్రకోట పేలుడు కేసులో
### కాన్పూర్‌లో డాక్టర్ ఆరిఫ్ అరెస్ట్

- గతంలో పట్టుబడిన మహిళా డాక్టర్ షాహీన్‌తో నిరంతర సంప్రదింపులు
- షాహీన్ ఫోన్ రికార్డుల ఆధారంగా ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్న ఏజెన్సీలు
- ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌తో ఈ పేలుడుకు సంబంధాలపై ఆరా
- పేలుడు జరిగిన రోజు నుంచి మరో కశ్మీరీ డాక్టర్ అదృశ్యం



2లో.

## పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వం హామీ

### పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

**వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ**
**అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్**
**అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం**
**ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం**
**ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**

### హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు




**న్యూఢిల్లీనవంబర్ 13 ప్రజావినికిడి,**
హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. **మిగతాది 2లో...**

### విదేశీ ఉద్యోగుల కోసం కేంద్రం

## కొత్త మొబిలిటీ బిల్లు

- భారత నిపుణులకు మెరుగైన అవకాశాలు, భద్రత కల్పించడం లక్ష్యం
- 1983 నాటి వలస చట్టం స్థానంలో నూతన నిబంధనలు
- వలసల స్థానంలో నైపుణ్యాలను ఎగుమతి చేసే సరికొత్త వ్యూహం
- అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికుల కొరతే భారత్‌కు అవకాశం
- యూకేతో ఒప్పందం వల్ల భారత కంపెనీలకు ఏటా రూ.4,000 కోట్ల ఆదా

**న్యూఢిల్లీనవంబర్ 13 ప్రజావినికిడి,**
విదేశాల్లో పనిచేస్తున్న, పనిచేయడానికి వెళుతున్న భారతీయ కార్మికులు, నిపుణుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో వలసలపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో, భారత ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు, భద్రత కల్పించడంతో పాటు, వారు తమ ఉద్యోగ కాలం ముగిశాక తిరిగి స్వదేశానికి వచ్చేలా ప్రోత్సహించేందుకు 'ఓవర్సీస్ మొబిలిటీ (ఫెసిలిటేషన్ అండ్ వెల్ఫేర్) బిల్లు, 2025'ను ప్రతిపాదించింది. **2లో...**



## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల




2లో.


## ఎవరిని వరించేనో



### నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్.. మధ్యాహ్నానికే ఫలితం..

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్ల పూర్తి**
**యూసుఫ్‌గూడ స్టేడియంలో ఉదయం 8 గంటలకు కౌంటింగ్**
**10 రౌండ్లలో లెక్కింపు.. మధ్యాహ్నానికల్లా ఫలితం వెల్లడి**
**కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత**
**ఉప ఎన్నికలో 48.49 శాతంగా నమోదైన పోలింగ్**

**హైదరాబాద్,నవంబర్ 13 ప్రజావినికిడి,**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితంపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఈ కౌంటింగ్ జరగనుంది. నియోజకవర్గంలోని 407 పోలింగ్ కేంద్రాల ఓట్లను మొత్తం 10 రౌండ్లలో లెక్కించనున్నారు. ఇందుకోసం 42 టేబుళ్లను సిద్ధం చేశారు. సాధారణంగా 14 టేబుళ్లనే వినియోగిస్తున్నప్పటికీ, ఇది ఉప ఎన్నిక కావడం, సిబ్బంది అందుబాటులో ఉండటంతో లెక్కింపును వేగంగా పూర్తి చేసేందుకు ఎక్కువ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. **మిగతాది 2లో...**



## తెలంగాణ గజగజ

### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ!

**తెలంగాణను వణికిస్తున్న చలి గాలులు**
**రానున్న రోజుల్లో మరింత పెరగనున్న తీవ్రత**
**పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్**
**శ్వాసకోశ సమస్యలతో పెరుగుతున్న రోగుల సంఖ్య**
**చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి**
**ఆసిఫాబాద్ జిల్లాలో 10.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత**

2లో.

### మరోమారు సుప్రీంలో
## కేసు వేసిన బిఆర్ఎస్


**సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్**
**ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ**
**సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం**



**హైదరాబాద్ నవంబర్ 13 ప్రజావినికిడి,**
తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్‌డ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ **మిగతాది 2లో...**

### ఐదేళ్లలోపు చిన్నారుల కోసం
## 'బాల భరోసా'

- తెలంగాణలో చిన్నారుల కోసం సరికొత్త పథకం
- రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది చిన్నారులకు ఉచిత వైద్య సేవలు
- వివిధ అనారోగ్య సమస్యలకు శస్త్రచికిత్సలు సహా పూర్తిస్థాయి చికిత్స
- ఆరోగ్యశ్రీ, సీఎం సహాయ నిధికి ఈ పథకం అనుసంధానం
- వైద్య, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పథకం అమలు



**హైదరాబాద్,నవంబర్ 13 ప్రజావినికిడి,**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదేళ్లలోపు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా 'బాల భరోసా' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుడుతోంది. **మిగతాది 2లో...**

## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

### విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 13 ప్రజావినికిడి,**
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్‌ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. **మిగతాది 2లో...**

# ఐదేళ్లలోపు చిన్నారుల కోసం 'బాల భరోసా'

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు.

రాష్ట్రంలోని చిన్నారుల ఆరోగ్య స్థితిగతులపై ఇటీవల అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సుమారు 8 లక్షల మంది చిన్నారులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. వీరిలో కొందరు రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతుండగా, మరికొందరు వినికిడి, దృష్టి లోపాలు, వయసుకు తగిన ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలా గుర్తించిన చిన్నారులందరికీ అండగా నిలిచేందుకే ప్రభుత్వం 'బాల భరోసా' పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద వైకల్యంతో బాధపడే చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. వినికిడి లోపం ఉన్నవారికి అవసరమైన పరికరాలను అందిస్తారు. దీంతో పాటు ఇతర వైద్య సేవలను కూడా పూర్తిగా ఉచితంగా కల్పిస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ఈ పథకాన్ని పర్యవేక్షించనున్నాయి.

'బాల భరోసా' పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం దీనిని ఆరోగ్యశ్రీకి అనుసంధానించాలని నిర్ణయించింది. ఒకవేళ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులుంటే, వాటి చికిత్స ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమాన్ని (ఆర్‌బీఎస్‌కే) కూడా ఈ పథకంలో విలీనం చేయనున్నారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తెలంగాణ సర్కార్ ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ప్రతి చిన్నారి వైద్య చరిత్ర, వారికి అందిస్తున్న చికిత్స, దాని పురోగతిని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తారు. ఈ బృహత్తర పథకం విజయవంతమైతే, రాష్ట్రంలోని లక్షలాది మంది చిన్నారులకు చిన్న వయసులోనే మెరుగైన వైద్యం అంది, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాది పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# తెలంగాణ గజగజ

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ!

హైదరాబాద్**నవంబర్ 13 ప్రజావినికిడి,**

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత బాగా పెరిగింది. కొన్ని రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో తెలంగాణ గజగజ వణుకుతోంది. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో చలి మరింత తీవ్రం కానుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లను జారీ చేసింది. వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువకు పడిపోవచ్చని తెలిపింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలు చలికి వణికిపోతున్నాయి. మంగళవారం రాత్రి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో అత్యల్పంగా 10.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

**పొంచి ఉన్న ఆరోగ్య సమస్యలు**

ఈ చలి వాతావరణం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన చలి కారణంగా హైపోథెర్మియా (శరీర ఉష్ణోగ్రత పడిపోవడం), ఫ్రాస్ట్‌బైట్ (చర్మ కణజాలం గడ్డకట్టడం) వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు. చల్లని వాతావరణంలో రోగ నిరోధక శక్తి మందగించడం వల్ల వైరస్‌లు సులభంగా వ్యాప్తి చెందుతాయని, దీనివల్ల న్యూమోనియా, ఇతర శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయని వివరిస్తున్నారు. ఇప్పటికే జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పితో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. ఆస్తమా, సీవోపీడీ వంటి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారిలో లక్షణాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, చర్మం పొడిబారడం, పగలడం వంటి సమస్యలు కూడా అధికమవుతాయని తెలిపారు.

**వీరికి మరింత అప్రమత్తత అవసరం**

చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొన్ని వర్గాల వారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, దివ్యాంగులతో పాటు ఆరుబయట పనిచేసే కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శరీరాన్ని వెచ్చగా ఉంచే దుస్తులు ధరించడం, గోరువెచ్చని నీరు తాగడం, చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్స్‌లు వేసుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఆస్తమా రోగులు తమ ఇన్‌హేలర్లను అందుబాటులో ఉంచుకోవాలని, బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా మాస్క్ ధరించాలని స్పష్టం చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత (కోర్ కోల్డ్ వేవ్) జోన్‌లో ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని ఎన్‌పీసీసీహెచ్‌హెచ్ గత ఏడాదే ప్రకటించిన విషయాన్ని నిపుణులు గుర్తుచేస్తున్నారు. ఈసారి కూడా అదే తరహా పరిస్థితి నెలకొనడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని సూచిస్తున్నారు.

# పెట్టుబడుల భద్రతకు ప్రభుత్వం హామీ

**(మొదటి పేజీ తరువాయి)**

ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని

సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# విదేశీ ఉద్యోగుల కోసం కేంద్రం కొత్త మొబిలిటీ బిల్లు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'ది డిప్లొమాట్' కథనం ప్రకారం, ఈ కొత్త బిల్లు కేవలం వలస విధానంలో మార్పు కాదు, ఆర్థిక దౌత్యంలో కార్మిక శక్తిని ఒక మూలస్తంభంగా మార్చే ప్రయత్నం. ఇప్పటివరకు అమల్లో ఉన్న 1983 నాటి పాత వలస చట్టం స్థానంలో ఈ కొత్త బిల్లు సమగ్రమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకురానుంది. ఇది కేవలం విదేశీ ఉపాధిని సులభతరం చేయడమే కాకుండా, ఉద్యోగులు సురక్షితంగా తిరిగి రావడం, స్వదేశంలో వారి పునరేకీకరణకు కూడా భరోసా ఇస్తుంది. ఈ బిల్లు ద్వారా భారత ప్రభుత్వం తన కార్మికుల వలసలను కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం చేయకుండా, వారి ఉద్యోగ నిబంధనలపై ఇతర దేశాలతో చురుగ్గా చర్చలు జరుపుతోంది. 2014 నుంచి భారత కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే యూరప్, ఆసియా, గల్ఫ్ ప్రాంతాల్లోని దాదాపు 20 దేశాలతో కార్మిక మొబిలిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. "అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గి కార్మికుల కొరత ఏర్పడుతుంటే, భారత్ వంటి దేశాల్లో స్థిరమైన జనాభా ఉన్నా ఉద్యోగాల కొరత ఉంది. ఈ సమస్యకు శాశ్వత వలసలు పరిష్కారం కాదు, ఎందుకంటే దీనివల్ల రాజకీయ వ్యతిరేకత వస్తోంది. అందుకే, భారత్ తన నైపుణ్యాలను ఒక నిర్ణీత కాలపరిమితితో ఎగుమతి చేసే మార్గాన్ని ఎంచుకుంది" అని ఆ కథనం విశ్లేషించింది.

భారత్ అతిపెద్ద ఆస్తి 25 ఏళ్లలోపు వయసున్న 60 కోట్లకు పైగా యువత కాగా, అభివృద్ధి చెందిన దేశాలు తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటున్నాయి. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ అధ్యయనం ప్రకారం, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 4.5 నుంచి 5 కోట్ల మంది కార్మికుల కొరత ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలు భారతీయ కార్మికుల కోసం చురుగ్గా ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే భారత్ కుదుర్చుకుంటున్న ఒప్పందాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఉదాహరణకు, భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (%జజుూా%) ప్రకారం, యూకేలో తాత్కాలికంగా పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులు అక్కడి సామాజిక భద్రతా చందాలు చెల్లించకుండా మూడేళ్లపాటు మినహాయింపు పొందారు. దీనివల్ల భారత కంపెనీలకు ఏటా సుమారు రూ.4,000 కోట్ల ఆదా అవుతుందని అంచనా. ప్రతిపాదిత కొత్త బిల్లు వివిధ దేశాల ప్రభుత్వాల మధ్య సమన్వయం పెంచడానికి, అంతర్జాతీయ వలస ఒప్పందాలను పర్యవేక్షించడానికి, డేటా ఆధారిత విధానాలను రూపొందించడానికి దోహదపడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా, విదేశాలకు వెళ్లే భారతీయుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి, వారి హక్కులను కాపాడటానికి అవసరమైన వ్యవస్థలను ఇది బలోపేతం చేయనుంది.

# ఎవరిని వరించేనో

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సిబ్బందితో పాటు అభ్యర్థి, ఆయన ఏజెంట్‌కు మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. లెక్కింపు ప్రక్రియ తొలుత పోస్టల్ బ్యాలెట్లతో ప్రారంభమవుతుంది. 10 హోం ఓటింగ్ బ్యాలెట్లు, 18 సర్వీసు ఓట్లను లెక్కించిన తర్వాత ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఉదయం 8:45 గంటలకే తొలి రౌండ్ ఫలితం వెలువడుతుందని, మధ్యాహ్నం 12 గంటల కల్లా పూర్తి ఫలితం తేలిపోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**తుది పోలింగ్ శాతం 48.49 శాతం**

ఇదిలా ఉండగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తుది పోలింగ్ శాతాన్ని ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. నియోజకవర్గంలో మొత్తం 48.49 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం తెలిపారు. 2023 సాధారణ ఎన్నికల్లో నమోదైన 47.58 శాతం కంటే ఇది 0.91 శాతం అధికం కావడం గమనార్హం. ఫలితాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.

# ఢిల్లీ పేలుడు కేసులో మరో డాక్టర్ అరెస్ట్!

**(మొదటి పేజీ తరువాయి)**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు కేసు విచారణలో కీలక పురోగతి చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్), ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో కాన్పూర్‌లోని కార్డియాలజీ ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో గత వారం అరెస్టయిన లక్నోకు చెందిన మహిళా డాక్టర్ షాహీన్‌తో ఆరిఫ్ నిరంతరం టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. విచారణ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ షాహీన్ ఫోన్ రికార్డులను పరిశీలించినప్పుడు ఆరిఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌కు చెందిన ఆరిఫ్ నీట్-ఎస్ఎస్ 2024 బ్యాచ్ విద్యార్థి. ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీలో అతను విద్యనభ్యసించినట్లు తెలిసింది. గత వారం అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్.. ఎర్రకోట పేలుడు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు మధ్య కీలక వ్యక్తిగా, ప్రధాన అనుసంధానకర్తగా ఉన్నట్లు ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. జైష్-ఎ-మహమ్మద్ (జేఈఎం), అన్సార్ గజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్) అనే రెండు ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న ఫరీదాబాద్ మాడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఫరీదాబాద్‌లోని ధౌజ్ గ్రామంలో అద్దెకు తీసుకున్న ప్రాంగణంలో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకుని, డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనాయ్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. మరోవైపు, కశ్మీర్‌కు చెందిన మరో డాక్టర్ నిసార్-ఉల్-హసన్ పేలుడు జరిగిన రోజు నుంచి కనిపించకుండా పోయాడు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం అతడిని ఉద్యోగం నుంచి తొలగించగా, ఆ తర్వాత అల్-ఫలా యూనివర్సిటీ అతడిని నియమించుకుంది.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్**నవంబర్ 13 ప్రజావినికిడి,** తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల పక్రియ మొదలుకానుంది

# ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా

**(మొదటి పేజీ తరువాయి)**

సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్టాం÷-రగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహించగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు. తమ కూటమి మంచి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. సీఎం నితీశ్ సారథ్యంలోని జేడీ(యూ), బీజేపీతో సహా ఎన్డీయే (ఔఅం) కూటమిలోని ఐదు పార్టీలు బరిలో నిలిచాయి. జేడీ(యూ), బీజేపీలు 101 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఇక ఆర్జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎమ్ఎల్) లిబరేషన్, ఇతర లెఫ్ట్ పార్టీలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీలు మహాగఠ్‌బంధన్‌గా (మహాకూటమి) ఏర్పడి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి.

# మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్

**(మొదటి పేజీ తరువాయి)**

సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి. ం

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

**(మొదటి పేజీ తరువాయి)**

పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు.

ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

## హైదరాబాద్ జిల్లా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2025లో బ్రిగేడ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజావినికిడి, (హైదరాబాద్):**బ్రిగేడ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు హైదరాబాద్ జిల్లా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్%-%2025లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థులు కటా,కుమిటే విభాగాలలో తమ నైపుణ్యాన్ని ప్రతిభతో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో కడాలి సోనికా ప్రత్యేకంగా నిలిచారు. ఆమె కటాలో స్వర్ణపతకం, కుమిటేలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సోమేశ్వరి శుక్లా విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేశారు. నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ (ఎన్బికెఏ) వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు పీ.గణేశ్ నాయక్ లు కార్యక్రమానికి హాజరై విద్యార్థుల అభినందించారు. రాబోయే జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీలకు పూర్తి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.విద్యార్థుల ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.పోటీ ముగింపు సందర్భంగా పోటీల్లో గెలుపొంది విద్యార్థులకు పతకాలు,సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేశారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన ఎన్బికేఏ కోచ్‌లను కూడా ప్రత్యేకంగా అభినందించారు.

## నవంబర్ 20 నుంచి ఐక్యూ 15 ప్రీ-బుకింగ్ ప్రారంభం




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన తాజా ఫ్లాగ్‌షిప్ ఐక్యూ 15 ను నవంబర్ 26న భారత మార్కెట్లో విడుదల చేయనున్నట్లు పేర్కొంది.ప్రీమియం పనితీరు,ఆధునిక కెమెరా,సాఫ్ట్వేర్,ఏఐ సామర్థ్యాలు,దీర్ఘకాలిక బ్యాటరీ లైక్తో ఈ ఫోన్ కొత్త ప్రమాణాలను సృష్టించబోతోందనీ ప్రకటించింది.

ప్రీ-బుకింగ్ నవంబర్ 20 నుంచి ప్రారంభమవుతుంది. కస్టమర్లు రూ.1000 రిఫండబుల్ అమౌంట్ చెల్లించి ప్రయారిటీ పాస్ పొందవచ్చని పేర్కొంది.దీని ద్వారా ఉచిత ఐక్యూ టిడబ్ల్యు ఈ 1 ఈ ఇయర్బడ్స్,12 నెలల అదనపు వారంటీ వంటి ప్రత్యేక ప్రయోజనాలు లభిస్తాయనీ తెలిపింది.పరిమిత సంఖ్యలో పాస్లు మాత్రమే అందుబాటులో ఉంటాయనీ వెల్లడించింది

డిస్ ప్లే పరంగా ఐక్యూ 15లో శాంసంగ్ 2కె ఎం 14 లీడ్ టీమ్ ఓల్డ్ డిస్ ప్లే ఉంటుందని పేర్కొంది.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కొందుర్గ్, జిల్లేడు చౌదర్ గూడెం,ఫరూఖ్ నగర్ మండలం వివిధ గ్రామాలు,పరిధిలోని 34 మంది లబ్ధిదారులకు, షాద్ నగర్ మున్సిపాలిటీ చెందిన 25 మంది లబ్ధిదారులకు మెత్తం 59 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 26లక్షల 58 వేలు రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,హాజరైన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,జిల్లేడు చౌదర్ గూడెం అధ్యక్షుడు రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలరాజ్ గౌడ్,నేతలు అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,జాకారం చంద్రశేఖర్,శ్రీనివాస్, ఆంజనేయులు,ఖదీర్,ముబారక్ అలీ ఖాన్,బాల గంగదర్ తిలిక్,రమేష్ గౌడ్,సోలిపూర్ అనిల్,ప్రదీప్ ముదిరాజ్,శ్రీధర్ గౌడ్,రవికుమార్ ముదిరాజ్,పాషా, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో రచయిత ఆంజనేయులు కు ఘనసత్కారం.



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నేటి సమాజంలో సాహిత్యం కేవలం వినోదానికి పరిమితం కాకుండా, ఆలోచనలకు దారితీసే సాధనమై మారుతోంది. అక్షరాలతో ప్రజల్లో చైతన్యం నింపగలగడం రచయితకు లభించే గొప్ప గౌరవమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం పట్టణ కేంద్రంలోని దేవి గ్రాండ్ హోటల్లో తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో రచయిత సదుల ఆంజనేయులు రచించిన "బండారి శతకం" రచయితకు అభినంద సభలో పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారి రమేష్ హాజరై మాట్లాడారు.సదుల ఆంజనేయులు రచనల్లో సామాజిక స్పృహ,మానవ విలువలు,నైతికతల సమ్మేళనం కళ్లకు కట్టినట్టుగా బండారి పుస్తకం లో అద్భుతంగా పొందుపరిచారు. ఆయన రచనలు కేవలం పదబంధాల సమాహారం కాకుండా, జీవన సత్యాలను ప్రతిబింబించే అక్షర చిత్రాలుగా నిలుసు ఉన్నాయని కొనియాడారు.ఈ సందర్భంగా తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ,ఈ "బండారి శతకం"లోని ప్రతి పద్యం సమాజానికి ఒక సందేశం అందిస్తోందని,సదుల ఆంజనేయులు తన ఆలోచనలను ప్రజల హృదయాల వరకు తీసుకెళ్లే కవిగా నిలుస్తారని అన్నారు. ఈ పుస్తకం కొత్త తరం యువతకు దారి చూపే అక్షర దీపమని ప్రశంసించారు.రచయిత సదుల ఆంజనేయులు మాట్లాడుతూ,సమాజంలో మార్పు రావాలంటే మనలో ఆత్మపరిశీలన మొదలుకావాలి.మన ఆలోచనల్లో సానుకూలత ఉంటేనే సమాజం ముందుకు సాగుతుంది. నా రచనల ఉద్దేశం అదే ఆలోచింపజేయడం, మేల్కొలిపించడమని తెలిపారు. విశ్లేషణాత్మక కథనాలు ప్రతి వ్యక్తి హృదయాన్ని తాకుతుందని ఆశ భవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వానరాశి యాదయ్య,కళ్లెం ఊశయ్య ,కళ్లెం మల్లేష్,వాన రాశి స్వామి,వానరసి జగన్,వానరసి నర్సింలు,మోటం మల్లేష్,సదుల రామస్వామి,సదుల యాదయ్య,తూర్పాటి దశరథ్,సదుల పెంటయ్య,సదుల నందు,సదుల ముత్యాలు,మోటం కుమార్,సాహిత్య కళాకారుడు వడ్డే రామేష్ చారి,లాస్కర్ నాయక్,విద్యావేత్తలు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంవత్సరంలోపు రోడ్డును పూర్తి చేస్తాం

## వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**జిల్లాలోని అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులను ఇచ్చిందని, సంవత్సరంలోపు జాతీయ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి విస్తరన పనుల ట్రయల్ రన్ ను గురువారం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మన్నెగూడ వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జాతీయ రహదారి విస్తరణ పనులకు అవరోధంగా మారిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేసును విరమింప చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అప్పగించారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేషనల్ హైవే అధికారులతో,సేవ్ బనియన్ ట్రీ సంస్థ ప్రతినిధులతో కలిసి కేసును విరమింప చేసేందుకు పలుమార్లు చర్చలు జరిపినట్టు ఎమ్మెల్యే తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో మర్రి చెట్లను తొలగించకుండా చెట్లకు ఇరువైపులా రహదారి నిర్మించేలా ప్రణాళికలను తయారుచేసి వారిని ఒప్పించామని తెలిపారు.జాతీయ రహదారి విస్తరణలో 135 మర్రి చెట్లను ఇక్కడ నుంచి తరలించి మరోచోట నాటుతామని (ట్రాన్స్ లోకేట్) చెప్పడంతో సేవ్ బనియన్ ట్రీ సంస్థ ప్రతినిధులు కేసును వెనక్కు తీసుకునేందుకు అంగీకరించిందని ఎమ్మెల్యే తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ,సేవ్ బనియన్ ట్రీ సంస్థ కలిసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో మెమొరండం వేయడంతో జడ్జిలు జాతీయ రహదారి విస్తరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ పనులను మెగా కన్స్ట్రక్షన్ చేపట్టిందని,నాలుగు బృందాలుగా ఏర్పడి జాతీయ రహదారి విస్తరణ పనులను శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు.అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు జరిగే జాతీయ రహదారి విస్తరణ పనులకు రెవెన్యూ,పోలీస్ తదితర అధికారులతో మాట్లాడి అడ్డంకులు ఏమైనా ఉంటే తొలగిస్తున్నానని అన్నారు.జాతీయ రహదారి విస్తరణ పూర్తయ్యే వరకు నేషనల్ హైవే అథారిటీ,మెగా కన్స్ట్రక్షన్ అధికారులతో నిరంతరం మాట్లాడి త్వరితగతిన రహదారి విస్తరణ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.జాతీయ రహదారి విస్తరణ పనులను భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రపంచ స్థాయిలో ప్రమాదాలు జరగకుండా నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

, పలు దేవాలయయలు సందర్శించి ప్రత్యేక పూజలు.. విద్యార్థులకు, వృద్ధులకు సేవా కార్యక్రమాలు

చేనేత కార్మికులు, ఆటో కార్మికులకు%శ్రీ% ఆర్థిక చేయూత.. శివాజీ విగ్రహంకు 2 లక్షల అడ్వాన్స్

నారాయణపేటలో భీష్మ రాజ్ ఫౌండేషన్ అభిమానులు భారీ బైక్ ర్యాలీ..





**ప్రజావినికిడి,(నారాయణపేట):**

భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు నారాయణపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం వీరభద్రేశ్వర స్వామి,భీమ శంకర ఆయలం,కానుకుర్తి అభయాంజనేయ దేవస్థానం,లక్ష్మమ్మ దేవాలయాలను కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల పూర్ణ కుంభం తో స్వాగతం వేద ఆశీర్వాదాలు అందజేశారు.

జన్మదినం సందర్భంగా నారాయణపేట, దామరగిద్ద పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 1500 మంది విద్యార్థులకు మిఠాయిల పంపిణీ చేశారు.అదే విధంగా ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, చీరలు,పండ్లు పంపిణీ చేశారు.

శాషన్ పల్లి రోడ్డు కాశీనాథేశ్వర కాలనీలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు..

సామాజిక సేవలో ముందంజలో ఉన్న భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, యువకులు కలిసి నారాయణపేట పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ డా. రాజ్ కుమార్ రెడ్డి చిత్రపటంతో ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా సాగి ప్రజల దృష్టిని ఆకర్షించింది.

ఇక చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ, విద్యార్థులకు చదువుల కోసం ఆర్థిక సహాయం,పలు దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ద్వారా ఫౌండేషన్ తన సేవా భావాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా నిలిపింది. ఆటో కార్మికులకు,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కూడా చేయూత అందించారు.శివాజీ విగ్రహ ఏర్పాటుకు 2 లక్షల అడ్వాన్స్, బీఫార్మసీ విద్యార్థికి, ఫౌండేషన్ కుటుంబ సభ్యుల విద్యా అవసరాల కోసం ఆర్థిక సహాయం,ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు బోర్ల ఏర్పాటు కొరకు,విద్య మరియు వైద్య రంగాల్లో సహాయం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం సుమారు 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో అందజేశారు.భీష్మ రాజ్ ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు భారీ కేక్ ఏర్పాటు చేసి చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డితో కట్ చేయించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.కె.రాజ్ కుమార్ రెడ్డి సేవా కార్యక్రమాలను ప్రజలు ప్రశంసిస్తూ,ఆయన మరింతగా సామాజిక సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ఇందిరా మహిళా డెయిరీ ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి...

## రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ముదిగొండ/నవంబర్ 13 ప్రజావినికిడి,** పాఠశాలల సమగ్రాభివృద్ధి జరగాలివచ్చే విద్యా సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తవ్వాలి

లిప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాల మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలిలిముదిగొండ మండలం గంధసిరిలో ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం

ఇందిరా మహిళా డెయిరీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ముదిగొండ మండలం గంధసిరిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి ఇందిరమ్మ మహిళా డెయిరీ లో మొదటి విడతగా గేదెల సేకరణ చేసినట్లు, రెండో విడత క్రింద ఓసి ల నుండి 125 మంది లబ్ధిదారుల ఎంపిక చేసి గేదెల సేకరణ చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అర్హులైన వారిని, పాడి పోషణ పట్ల ఆసక్తి ఉన్న వారిని చేయాలన్నారు.

పశుగ్రాసం కోసం పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. క్లస్టర్ల వారిగా ఉన్న పశువులు, రాబోయే పశువులను దృష్టిలో పెట్టుకొని రోజుకు, నెలకు ఎంత పచ్చి గ్రాసం, ఎంత ఎండు గ్రాసం అవసరమో అంచనా వేసి, వాటి సరఫరాకు నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎండుగ్రాసం కు సంబంధించి ప్యాకేజి కవర్లపై ఇందిరా మహిళా డెయిరీ లోగో ముద్రించాలన్నారు. ప్రతి గేదెకు షెడ్డు ఉండేలా, షెడ్డుపై సోలార్ ప్యానల్ ఉండేలా కార్యాచరణ చేయాలన్నారు. కావాల్సిన షెడ్లను ఉపాధిహామీ క్రింద మంజూరుచేసి, పనులు వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. షెడ్లకు అంతటా ఒకే డిజైన్ ఉండేలా మోడల్ డిజైన్ చేపట్టాలన్నారు.

పశు సంపద సంరక్షణకు పశు వైద్యశాలలను బలోపేతానికి, కావాల్సిన వైద్యులు, సిబ్బందికి



ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. గేదెలను పశు వైద్యులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయాలని, ప్రతి గేదెకు ఒక నెంబర్ కేటాయించి, వాటి హెల్త్ కార్డు తయారుచేయాలని అన్నారు.ఇప్పటికే గేదెలు అందించిన లబ్ధిదారులు పాలను విజయ డెయిరీ కి అందిస్తున్నారని, బ్యాంకు కిస్తీ పోనూ, మిగులు మొత్తము ఆదా చేయడానికి బ్యాంకర్లతో సంప్రదించి సేవింగ్స్ ఖాతాలు తెరవాలని అన్నారు. ఖర్చులు పోనూ మిగిలిన సొమ్మును దుబారా చేయకుండా ఆదా చేసుకొనెలా అవగాహన కల్పించాలని, ఈ దిశగా సమావేశాలు పెట్టి, ఆదా డబ్బును ప్రకటించి, ఎక్కువ మొత్తంలో ఆదా చేసిన 1, 2, 3 స్థానాల్లో ఉన్న వారికి బహుమతులు ఇచ్చి, ప్రోత్సహించాలని అన్నారు. మధిర నియోజకవర్గంలో పాఠశాలల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలానికి 3 పాఠశాలలు ఎంపిక చేసి 800 మంది విద్యార్థులకు సరిపోను సకల వసతుల కల్పన చేసి, ప్రయివేటు పాఠశాలలకు మించి వసతుల కల్పన చేయాలని అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణాకు కార్యాచరణ చేసి ఒక సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లుగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణం లో ఉన్న కళాశాల భవనాల నిర్మాణాలు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సిరిపురం జూనియర్ కళాశాల, ఐటిఐ, మధిర కళాశాల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు.బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలు వేగంగా పూర్తి



చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఈ దిశగా వచ్చే మే మాసానికి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ చేయాలన్నారు.మధిర ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. పరికరాల కొనుగోలు ప్రక్రియ పూర్తిచేసి, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. వైద్యుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. చింతకాని నర్సింగ్ కళాశాల కు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వైరా ఆసుపత్రికి సెంబంధించి నిధులు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరమ్మ మహిళా డెయిరీ సక్సెస్ గా నడవడానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. పశుగ్రాసం సరిపోను పకడ్బందీగా కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. క్లస్టర్ల వారిగా పశుగ్రాసం సరఫరాకు నిరుద్యోగ యువతకు గుర్తించి, వారికి ఉపాధికల్పనకు చర్యలు చేపడతామన్నారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ఆదేశాల ప్రకారం చర్యలు తీడుకుంటామన్నారు.

ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ చైతన్య జైనీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మధిర నియోజకవర్గ తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఏపీఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం

## రొయ్య పిల్లల విడుదలకు చర్యలు ప్రారంభం -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి,/నవంబర్ 13 ప్రజావినికిడి,**

పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేసిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు పూర్తయినట్లు తెలిపారు పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు**మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం**

మత్స్యకార సోదరులకు ఆదాయం పెంచే దిశగా నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు.మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు మరో 15 రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్ద సైజు రొయ్య పిల్లలను విడుదల చేసే చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు.ఆర్భాటాలకు కాదు ు సంక్షేమానికి నిధులు.ఆర్భాటాలకు పోకుండా నిధులను ప్రజా సంక్షేమ కార్యక్రమాలకే వినియోగిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం



అంకితభావంతో పని చేస్తోందని పేర్కొన్నారు.చేప పిల్లల విడుదలపై ఆనందం.అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలు విడుదల సందర్భంగా మత్స్యకారుల ముఖాల్లో కనబడిన ఆనందం మనసుకు హత్తుకున్నదని తెలిపారు మంత్రి ఆదేశాల మేరకు రిజర్వాయర్లలో రొయ్య పిల్లలను త్వరితగతిన విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు రూ 37 లక్షల 97 వేల 500 విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూసుమంచి తహసిల్దార్ రవికుమార్, ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# చెట్టును ఢీకొట్టిన కారు: ఇద్దరుమృతి

హన్మకొండ,**నవంబర్ 13 ప్రజావినికిడి,** కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక పల్లికి చెందిన పార్శ సంపత్, హనుమకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన బొంపల్లి కిషన్, వెంకటేశ్ , ఆత్మకూరుకు



చెందిన చింతపట్ల మురళీకృష్ణలు కలిసి కారులో పరకాల నుంచి హనుమకొండ వైపు వెళ్తున్నారు. అర్ధరాత్రి సమయంలో కొత్తగట్టు శివారులో కారు అతివేగంగా వెళ్తూ రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పార్శ సంపత్, బొంపల్లి కిషన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన మురళీకృష్ణ, వెంకటేష్‌లను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, మృతదేహాలను మార్చురీకి తరలించారు.

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

### సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి

### కేంద్రానికి మరోమారు లేఖ రాసిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్,**నవంబర్ 13 ప్రజావినికిడి,**

సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. ఔంఈఇఅ, ఔఅఅఈ సంస్థలకు



పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఅ, ఔఅఅఈ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# బూర్గుల లో ఘనంగా పోషణ మహోత్సవం



**ప్రజావినికిడి, (షాద్ నగర్):**ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బూర్గుల లోని ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో ప్రగతి పోషణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్నారం సెక్టర్ లోని అంగన్వాడి కేంద్రాల పరిధిలోని 40 మంది గర్భిణీలకి శ్రీమంతం,47 విద్యార్థులకు అక్షరాభ్యాసం,27 మంది చిన్న పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం అలాగే 13 మంది కిషోర బాలికలకు స్నేహ ప్రోగ్రాం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రగతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అలోక్ అగర్వాల్ మాట్లాడుతూ,గ్రామీణ అభివృద్ధి జరగాలంటే అది తల్లి గర్భం నుండే మొదలు అవుతుంది, కావున గర్భిణీలు మొదటి వెయ్యి రోజులు చాలా జాగ్రత్తగా ఉండి అంగన్వాడి ఏఎన్ఎం డాక్టర్ సలహాలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని,పుట్టిన బిడ్డకు తల్లిపాలు రోగనిరోధక శక్తికి చాలా దోహదపడుతుందని తెలియజేశారు,షాద్ నగర్ సిడిపిఓ ఉదయ మాట్లాడుతూ,బాల్య వివాహాలు అరికట్టి పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని భేటీ బచావో బేటి పడావో నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితురాలుగా గతంలో షాద్నగర్ డివిజన్ సిడిపిఓ గా పనిచేసి ప్రస్తుతం స్టేట్ ఆఫీసులో సేవలందిస్తున్న శబన హుస్సేన్ మాట్లాడుతూ, ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఏ విధంగా అయితే ఉంటాయో వారానికి ఏడు రోజులు ఏ విధంగా ఉంటాయో అన్ని రకాల కూరగాయలు,పండ్లు,పాలు,కోడిగుడ్లు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మనోహర్ సెక్టార్ సూపర్వైజర్లు సంధ్యారాణి,విజయ జయలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ జయప్రకాశ్ ప్రగతి పోషకాహార లోప నిర్మూలన సభ్యులు శంకర్, నవ్య,లావణ్య,సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ మురళీకృష్ణ,ప్రగతి, తులసి,శృతి,జగదీష్,కార్తీక్, శ్రీకాంత్,అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు,గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ప్రజావినికిడి,(నాగోల్):ప్రతినిధి, నవంబర్13,** నాగోల్ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ రోడ్ నెంబర్ 3 లో గురు స్వామి కుమార్ చల్లా ఆధ్వర్యంలో టి. శ్రీనివాస్ నివాసం నందు అయ్యప్ప మహా పడిపూజ ను గురువారం ఘనంగా నిర్వహించారు. 200 మందికి పైగా అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.అంగరంగ వైభవంగా నిర్వహించిన మహ పడి పూజలో స్వామికి ప్రత్యేక అలంకరణలు చేసి అయ్యప్ప స్వాములు పూజలు, భజనలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి వెంకటరమణ,అఖిల్ కార్తిక్,లక్ష్మీ కళ్యాణి, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్స్ పనులను వేగవంతం చేయండి..

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**గ్రీన్ పార్క్ కాలనీ రోడ్డు నెంబర్ 1 నందు ఎస్.ఎన్.డీ.పీ.నాళా ద్వారా వరదనీటి ప్రవాహంనకు కాలనీ నందు డ్రైన్స్ పొంగిపొర్లకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.దానిలో భాగంగా గురువారం రోజు గ్రీన్ పార్క్ కాలనీ నందు జరుగుతున్న పనులను కాలనీ వాసులు అలాగే అధికారులచే కలిసి పరిశీలించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకుని పనులు వేగవంతం చేయాలని అన్నారు.అలాగే ప్రస్తుత ప్రవాహమును అంచనా వేసుకుని కొంత భాగం చెరువులోకి వెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.అలాగే రోడ్డు నెంబర్ 17 నందు చెప్పట్టే చర్యల్లో భాగంగా చెరువు లెవెల్స్ కు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.అలాగే నాలాల్లో పేరుకుపోయిన సీల్ట్ తీయడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కార్తిక్,కాలనీ అధ్యక్షులు జగన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,సుధాకర్, నాయకులు తిలక్ రావు,మధు సాగర్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ థీమ్ పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**



బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ అదేవిధంగా ఎన్జీవోస్ కాలనీలో అభివృద్ధి చేస్తున్న ఉమెన్స్ థీమ్ పార్క్ పనులను గురువారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం ఎఈ కార్తీక్ తో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరలోనే మహిళలకు ఈ పార్క్ అందుబాటులోకి వచ్చే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, కేవలం మహిళల కొరకు ఈ యొక్క పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందని, కావున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం !

**నవంబర్ 13 ప్రజావినికిడి,**
భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డకుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్ది అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్.



ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్‌- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# ఉగ్రకుట్రకు కేరాఫ్
# అల్ ఫలాహ్ వర్సిటీ





## విధ్వంస రచనకు రూమ్ నంబర్ 17
## ఇక్కడి నుంచే ముష్కరుల పథకరచన

**న్యూఢిల్లీ,నవంబర్ 13 ప్రజావినికిడి,**
ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్ధాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్ధాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎ÷-లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ఎ÷-లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ఎ÷-లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. ఈ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.


# దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కన్నీరు
## కొనుగోలు ధరలు పెరిగినా గిట్టుబాటు మృగ్యం
## మార్కెటింగ్ సౌకర్యం లేక ఆందోళన



న్యూఢిల్లీ,**నవంబర్ 13 ప్రజావినికిడి,** దేశవ్యాప్తంగా ఉల్లి పంట పండించిన అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు, కొనడానికి అధికధరలు వెచ్చించి ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు.ఎపిలో కర్నూలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం హడావిడి చేసినా రైతులకు ఒరిగిందేమీ లేదు. చాలా చోట్ల రైతులు ఉల్లి పంటను మార్కెట్‌కు తీసుకెళ్లితే రవాణా ఖర్చులు కూడా రావడం లేదని, పొలాల్లోనే వాటిని వదిలేస్తున్నారు. కొన్ని మాసాల నుంచే అక్కడి రైతులు మద్దతు ధర కోసం వివిధ రూపాల్లో పోరాడుతూనేవుంది. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో కిలో ఉల్లి మాత్రం 30కి పైనే అమ్ముతున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో ఇప్పటికే పాత ఉల్లి పంట నిల్వలు ఉండగా..ఇప్పుడు కొత్త పంట కూడా మార్కెట్‌లోకి రావడం, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు ఎగుమతులు నిలిపివేయడం వంటి కారణాల మూలాన ధరలు అమాంతం పడిపోయాయి. మంగళవారం కిలో రూ.2కు పడిపోయిన ధరలు బుధవారం రూ.1 కంటే దిగువకు పడిపోయాయి. కనీసం రవాణా ఛార్జీలు కూడా దక్కకపోవడంతో రైతు మార్కెట్‌లోనే కంటతడి పెడుతున్నారు. ఉల్లి ప్రధాన మార్కెట్లలో ఒక్కటైన మధ్యప్రదేశ్‌లోని మాల్వా ప్రాంతంలో మంగళవారం కిలో ఉల్లి ధర రూ.2గా ఉంది. బుధవారం మరో ప్రధానమార్కెట్ అయిన మంద్‌సౌర్‌లో కిలో ఉల్లి ధర రూ.1కి, అంతకంటే దిగువకు పడిపోయింది. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. మాల్వాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక రాజస్థాన్‌లోని అల్వార్‌లోనూ ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్కడ కూడా కిలో ఉల్లి రూ.1 నుంచి రూ.5 మధ్యనే పలుకుతోంది. నాణ్యత మరీ అధికంగా ఉంటే కిలో రూ.8 చొప్పున కొంటున్నారు. ఇక ఆసియాలోనే అతిపెద్ద ఉల్లి పాయల మార్కెట్‌గా పేరొందిన మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలోనూ ఉల్లి రైతు గోడు అంతాఇంత కాదు.÷రిత్త, పాత ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్‌లోకి వచ్చిన నేపథ్యంలోనే ఉల్లి పాయల ధరలు పడిపోయినట్లు ప్రకటించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని బిజెపి నేతృత్వ డబుల్ ఇంజిన్ సర్కార్లు చేతులు దులిపేసుకుంటున్నాయి. అన్నదాతలకు కనీస మద్దతు కూడా ఇవ్వకుండా పరిహాసమాడు తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఉల్లి పంటకు మద్దతు ధర కల్పించి..ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసినా..డబుల్ ఇంజిన్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరి స్తోంది. దాదాపు ఆరు నెలలుగా తమ ఉత్పత్తులను నిల్వ చేసినప్పటికీ.. సరైన ధర లభించడం లేదని, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. వెల్లుల్లి ధరలు కూడా భారీ స్థాయిలో పడిపోవడంతో అక్కడి రైతన్నలు ఆక్రందనకు గురౌతున్నారు. వాతావరణ పరిస్థితులు, నిల్వ చేయడానికి అవసరమైన గోడాన్లు లేకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యం వెరసి ఉల్లి పంట సాగు చేసే రైతన్నలను సంక్షోభంలోకి నెట్టేశాయని మహారాష్ట్ర స్టేట్ ఆనియన్ ప్రొడ్యూసర్స్ ఫార్మర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ డిఘోలే అన్నారు. సంక్షోభ నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రత్లాం వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాల్ ఉల్లి ధర కేవలం రూ.600గా ఉంది. పొలం నుంచి మార్కెట్‌కు ఉల్లిని తరలించడానికి రవాణాకు అయిన ఖర్చు కూడా రావడం లేదని నగ్రా గ్రామానికి చెందిన ఓ అన్నదాత వాపోయాడు. '30 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్‌కు తరలించేందుకు రూ.2 వేలు అయ్యింది. మార్కెట్‌లో అమ్మగా క్వింటాల్‌కు రూ.250లే వచ్చాయి. తీవ్రంగా నష్టపోయాం' అని దుంఖం నిండిన కళ్లతో ఆ రైతు అన్నారు.


# కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

**నవంబర్ 13 ప్రజావినికిడి,**
తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు. మంత్రి తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, ఆమెపై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు.గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ నిన్న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.



# ఏపీలోని అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం ..

**నవంబర్ 13 ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్‌లో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈ మేరకు "భవనాల నియంత్రణ, శిక్షా విధాన నియమాలు 2025 (బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ - 2025)" పథకాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ జీవో నంబర్ 225ను జారీ చేశారు.ఈ కొత్త పథకం ప్రకారం, 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. ఇందుకోసం భవన యజమానులు 120 రోజుల గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా %షషష.ఎజూం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. దరఖాస్తుతో పాటు భవన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫోటోలు, నిర్మాణ ప్లాన్, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేట్, అఫిడవిట్ వంటి పత్రాలను జతచేయాలి. నివాస, వాణిజ్య, సంస్థాగత, పారిశ్రామిక భవనాలకు వేర్వేరుగా పెనాల్టీ ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రుసుము చెల్లించి తమ నిర్మాణాలను చట్టబద్ధం చేసుకోవచ్చు. 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన భవనాలకు పెనాల్టీలో 25శాతం రాయితీ కల్పించారు. అదేవిధంగా, మురికివాడల్లో (స్లమ్ ప్రాంతాలు) ఉన్న ఇళ్లకు రుసుములో 50శాతం భారీ తగ్గింపు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.



అయితే, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు, పార్కులు వంటి ప్రదేశాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలకు ఈ %దీూా% పథకం వర్తించదని అధికారులు స్పష్టం చేశారు. వివాదాస్పద భూముల్లో ఉన్న కట్టడాలకు కూడా క్రమబద్ధీకరణ వర్తించదు. ఈ పథకం ద్వారా వసూలైన నిధులను పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగిస్తారు. ముఖ్యంగా అన్న క్యాంటీన్లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, చెరువుల పరిరక్షణ వంటి పనులకు ఈ నిధులను కేటాయించనున్నారు. ఈ అవకాశం కేవలం ఒక్కసారి మాత్రమేనని, అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్ కుమార్ సూచించారు.

# ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్థన మందిరం..

# మెదక్ చర్చ్..

## ఈ చర్చి నిర్మాణ సమయంలోనే మెదక్‌కు "మెతుకు సీమ" అనే పేరు..

## మెదక్ చర్చిని సందర్శించిన షాద్ నగర్ "జర్నలిస్ట్ కేపి" మిత్రబృందం..



ప్రజావినికిడి,(షాద్ నగర్)

తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రదేశం..ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్థన మందిరం..మెదక్ చర్చికి గత ఏడాదితో 100 ఏళ్లు పూర్తి చేసుకుంది.శత వసంతాలు పూర్తి చేస్తున్న మెదక్ చర్చినీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ మిత్రబృందం జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్, మిత్రులు పాటిగడ్డ రాజశేఖర్ రెడ్డి, బ్రిలియంట్ ప్రభాకర్ రెడ్డి,కొత్తపేట ఉస్మాన్ తదితర మిత్ర బృందం గురువారం వందేళ్ల చరిత్ర ఉన్న మెదక్ కేథడ్రల్ చర్చినీ సందర్శించారు.ఈ చర్చి నిర్మాణం ఓ అద్భుతం అని కేపీ మిత్ర బృందం పేర్కొన్నారు.వందేళ్లు పూర్తి చేసుకునీ 101 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా చర్చిని సందర్శించుకున్న సందర్భంగా దీనికి సంబంధించిన ముఖ్య విషయాలు కొన్ని సేకరించాము..ఈ అద్భుత కట్టడం గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు హాలో షాద్ నగర్ కేపీ ద్వారా తెలుసుకుందామా..

### 175 అడుగుల ఎత్తు..100 అడుగుల వెడల్పుతో కనిపించే ఈ చర్చి నిర్మాణం వెనుక..

భారతీయ నిపుణులతో పాటు, విదేశీ నిపుణుల కళ కూడా దాగుంది. రెండంతస్తుల్లో నిర్మించిన ఈ కట్టడం, శిఖరం..వందేళ్లు పూర్తైనా ఏమాత్రం చెక్కు చెదరకుండా ఉందంటే ఈ నిర్మాణం ఎంత పటిష్ఠంగా నిర్మించారో అర్థం చేసుకోవచ్చు. నిర్మాణం పటిష్టంగా ఉండేందుకు ఆనాడు.. భారతీయ పురాతన పద్ధతులను అనుసరించినట్టు చెప్తుంటారు.గోడలు, నిర్మాణమే కాదు.. చర్చిలోపల.. రంగురంగుల గాజు ముక్కలతో ఏర్పాటు చేసిన పెయింటింగ్స్ ఈ చర్చికే హైలైట్..



ఏసుక్రీస్తు పుట్టుక, శిలువ వేయడం, ఆరోహణం ఇవన్నీ ఈ పెయింటింగ్స్‌లో కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటాయి. ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే..ఇవన్నీ ఒకే గాజుపై వేసినవి కాదండోయ్. ఇంగ్లాండ్‌లో గాజు ముక్కలపై విడివిడిగా పెయింటింగ్ వేసి.. వాటిని ఇక్కడికి తీసుకొచ్చి అమర్చారు. కాగా..సూర్య కిరణాలు పడితేనే ఆ పెయింటింగ్స్ కనిపించటం వీటి అసలు ప్రత్యేకత.. అంటే ఉదయం 6 గంటల నుంచి మొదలు సాయంత్రం 6 గంటల వరకే..ఈ పెయింటింగ్స్ కనిపిస్తాయి.6 గంటల తర్వాత ఫ్లడ్ లైట్స్ వేసి వెతికినా కనిపించవు. దీని వెనుక ఉన్న పరిజ్ఞానం అందరినీ అబ్బురపరుస్తుంది. మరో విశేషం ఏమిటంటే..ఉత్తరం దిక్కున ఉన్న మూడో కిటికీపై అసలు సూర్య కిరణాలే పడవు. అయినా..అది ప్రకాశిస్తుంటుంది. ఇక్కడి రాళ్లపై సూర్య కిరణాలు వక్రీభవనం చెంది ఆ కిటికీపై పడటం వల్ల ఇలా జరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తుంటారు.చర్చి నిర్మాణంలో వాడిన మార్బుల్స్‌ను ఇంగ్లండ్,ఇటలీ నుంచి తీసుకొచ్చినట్టు చరిత్రకారులు చెప్తుంటారు.చర్చి లోపల రీసౌండ్ రానివిధంగా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు.చర్చి మొత్తం నిర్మాణానికి కేవలం రాతి,డంగు సున్నాన్ని మాత్రామే వాడటం ఇంకో ప్రత్యేకత.పిల్లర్లు, భీములు లేకుండా రెండు అంతస్తులతో విశాలమైన ప్రార్థనా మందిరంతో పాటు, పొడవైన శిఖరాన్ని నిర్మించడం అనాటి నిపుణుల నైపుణ్యానికి నిదర్శనం.200 అడుగుల పొడవుతో సువిశాలమైన చర్చి.. సందర్శకులను ఇట్టే కట్టిపడేస్తుంది.అది 1914 సంవత్సరం.మొదటి ప్రపంచయుద్ధం జరుగుతున్న సమయం. అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో వేలాది మంది



యుద్ధానికి సమిధలయ్యారు. ఎన్నో ఇబ్బందులు పడ్డారు.ఇందుకు భారత్ మినహాయింపేమీ కాదు.చేసుకునేందుకు పనిలేక..తినేందుకు తిండిలేక..రోజులు లెక్కబెట్టుకుంటూ బిక్కుబిక్కుమంటూ గడిపారు.అలాంటి భయంకరమైన కరువు పరిస్థితుల్లో చార్లెస్ వాకర్ అనే ఇంగ్లాండ్ దేశస్థుడు కరుణామయుని కోవెల నిర్మాణం తలపెట్టారు. ఇలాగైనా ప్రజలకు కాస్త పని దొరుకుతుందనేది చార్లెస్ ఆలోచన. ఇందుకోసం..ఆరో నిజాం 1000 ఎకరాల భూమిని కేటాయించారు.1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం1924 డిసెంబర్ 25న పూర్తైంది.పదేళ్ల పాటు సుమారు12వేల మంది కూలీలు ఈ నిర్మాణంలో పాలుపంచుకుని ఉపాధి పొందారు.ఈ చర్చి నిర్మాణ సమయంలోనే మెదక్‌కు"మెతుకు సీమ"అనే పేరు వచ్చిందని చెప్తుంటారు.



# ఫెడరేషన్ ద్రోహి బసవపున్నయ్య..

## సంఘం నుంచి,ప్రాథమిక సభ్యత్వం తొలగింపు.. -15న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం..

ప్రజావినికిడి,(హైదరాబాద్):

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో అనేక అక్రమాలకు అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్న ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య సంఘ ద్రోహి అని, అతనిని ఫెడరేషన్ యూనియన్ నుంచి ప్రాథమిక సభ్యత్వం తొలగిస్తున్నట్లు పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, వ్యవస్థాపక సభ్యులు ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,నేషనల్ కౌన్సిల్ సభ్యుడు,కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడి బాపురావు,సీనియర్ జర్నలిస్టులు, వ్యవస్థాపక సభ్యులు ఎం.యాదగిరి,కే. సారంగపాణి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడినైన మామిడి సోమయ్యతో పాటు మరో నలుగురు సీనియర్ నాయకులు, వ్యవస్థాపక సభ్యులను సంఘం నుంచి బహిష్కరించినట్లు బసవపున్నయ్య ప్రకటించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది.రాష్ట్ర కార్యవర్గం జరగకుండానే జరిగినట్లు అబద్ధపు వార్తలు సృష్టించి ప్రకటన చేయటం హాస్యాస్పదమని,బైలా ప్రకారం సంఘం మీ అధ్యక్షుడిని, ఇతర ఆఫీస్ బేరర్లను బహిష్కరించేందుకు కార్యవర్గానికి గానీ, సంఘ ప్రధాన కార్యదర్శికి గానీ ఎటువంటి హక్కు లేదని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిందని,కొత్త కమిటీని



ఎన్నుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయకుండా,విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలన్న అధ్యక్షుడి విజ్ఞప్తిని పట్టించుకోకుండా తన పదవిని కాపాడుకునేందుకు బసవ పున్నయ్య అడ్డదారులు తొక్కుతున్నారని ధ్వజమెత్తారు.
దీనిపై ఇప్పటికే ఆయనకు లీగల్ నోటీస్ కూడా జారీ చేయటంతో పాటు లీగల్ నోటీసు సంబంధించి పబ్లిక్ నోటీస్ కూడా వార్తాపత్రికల్లో ప్రచురించడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో బెంబేలెత్తి పోయిన బసపున్నయ్య హడావిడిగా ఈ ప్రకటన జారీ చేశారని అన్నారు.ఇది చెల్లదని, ఒకవేళ సంఘంలో జరుగుతున్న పరిణామాలకు ఆయన సమాధానం చెప్పదలుచుకుంటే లీగల్ నోటిస్ కు సమాధానమిచ్చి లేబర్ కమిషనర్ కు తెలియజేసి,తన వాదనను వినిపించాలని అన్నారు. సంఘం ఎవరిదో... దాంట్లో ఎవరికి ఏమేమి హక్కులున్నాయో...
వాటిని సాధించుకోవచ్చని, అది చేయకుండా మతిభ్రమించి.. సంఘం కోసం, జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తున్న నాయకులను,బహిష్కరిస్తున్నామని ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. మహాసభ నిర్వహించే గడువు దాటిపోయి సంవత్సరం అవుతున్నా, తర్వాత కూడా మహాసభ నిర్వహించకుండా కాలయాపన చేస్తూ, అతనే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు.సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పునాదులు వేసి, సమావేశాలు నిర్వహించకుండా, బాధ్యత రహితంగా ప్రవర్తిస్తూ,అధ్యక్షునితో ఏ విధమైన సంబంధాలు లేకుండా, మాట్లాడకుండా, శత్రువుగా తయారై... ఈ అక్రమ చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. సంఘం ఆర్థిక లావాదేవీల విషయంలో పదేళ్లుగా బసవపున్నయ్య అనేక అక్రమాలకు పాల్పడి సభ్యులకు లెక్కలు చెప్పకుండా నిధుల దుర్వినియోనికి పాల్పడిందే కాకుండా ప్రత్యారోపణలు చేస్తూ మొండిగా,మూర?ంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. అంతేకాకుండా సంఘాన్ని బలోపేతం చేయకుడా, కార్యక్రమాలు నిర్వహించకుండా సంఘాన్ని కుంటుపరిచాడని అన్నారు. సంఘం విచ్ఛిన్నం కావడానికి బాధ్యుడు బసవపున్నయ్యనే అని,ఆయనపై చర్యలు తీసుకునేందుకు, సంఘం బాధ్యతల నుండి తప్పించేందుకు సభ్యులంతా ఆలోచిస్తున్న తరుణంలో ఈ చర్యలకు పాల్పడి సంఘాన్ని ఆబాసు పాలు చేయడానికి పూనుకున్నాడని అన్నారు.రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తిని,లిఖిత పూర్వకంగా పంపిన నోటీసులను ఖాతరు చేయకుండా, ఎటువంటి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని అన్నారు. ఇది చాలా పెద్ద తప్పిదమని, ఫెడరేషన్ లో 18 ఏళ్ళు ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రిక ప్రతినిధిగా బసవపున్నయ్యకు పెద్ద పీట వేసామని గుర్తుచేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధ్యక్షులుగా, తెలంగాణలో ప్రధాన కార్యదర్శి గా,రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా అతనికి అవకాశం ఇచ్చామని అన్నారు.18 ఏళ్ళు సభ్యులను మోసం చేశాడని,సంఘంలో ఏ ఒక్క జర్నలిస్టుకు న్యాయం చేయలేదని అన్నారు.గత రాష్ట్ర మహాసభలో ప్రజాస్వామ్య బద్ధంగా ఫెడరేషన్ కు ఎన్నికలు జరగాలని కోరినా వినకుండా దుర్మార్గంగా వ్యవహరించాడని అన్నారు.18 ఏళ్ళ పదవీ కాలంలో "తొండ ముదిరి ఊసరవెల్లి" అయినట్లు అధికార దాహం పట్టుకుని, ఫెడరేషన్ ను నిర్మాణం చేసిన వారి మీద గర్జించడం ప్రారంభించడని అన్నారు.చివరికి రాష్ట్ర కమిటీని తనే రాసుకునే స్థాయికి ఎదిగాడని మండిపడ్డారు.రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన రాష్ట్ర మహాసభలను గడిచిన పదకొండేళ్ళలో కేవలం ఒక సారి మాత్రమే మహాసభను నిర్వహించాడని చెప్పారు.

### అప్రాజస్వామికంగా వ్యవహరిస్తున్న పున్నయ్య..

టిడబ్ల్యూజేఎఫ్ కు సేవకుడుగా కాకుండా, పెత్తనం చేసే వ్యక్తిగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు.ఆయన వ్యవహారం,పనితీరుపై పలుమార్లు ఆయన పనిచేస్తున్న సంస్థ అధిపతులకు,పెద్దలకు కూడా వివరిస్తూ లిఖితపూర్వకంగా తెలియజేసినప్పటికీ ఏ విధమైన మార్పు రాలేదని అన్నారు.ఈ గందరగోళ పరిస్థితుల పట్ల సంఘం సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని,దీనిపై ఇప్పటికే చర్చించేందుకు విస్తృతస్థాయి సమావేశం ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అన్ని విషయాలపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని
అన్నారు.సంఘం కార్యకలాపాలను ముందుకు తీసుకుపోయేందుకు మహాసభలు జరగని జిల్లాల్లో మహాసభలు జరపడం జరుగుతుందన్నారు. అదే విధంగా సంఘాన్ని విచ్చినం చేస్తూ,తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,ఓల్లాల జగన్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ సారంగపాణి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నేటి నుంచి సౌతాఫ్రికాతో తొలిటెస్ట్

**● జట్టులోకి తిరిగి వచ్చిన పంత్**



**న్యూఢిల్లీ,నవంబర్13:** దాదాపు నాలుగు నెలల విరామం అనంతరం టీమ్ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తున్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. ఎముక విరగడంతో అతడు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే పంత్ బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా ఏ జట్టుతో భారత్ ఏ జట్టు తలపడిన మ్యాచ్ ద్వారా తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. అలాగే శుక్రవారం నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో గాయం తర్వాత తిరిగి మైదానంలోకి రావడం అనుకున్నంత తేలిక కాదని రిషబ్ పంత్ అన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ పోస్ట్ చేసింది. 'గాయం తర్వాత పునరాగమనం చేయడం అంత తేలిక కాదు. కానీ దేవుడు చాలా దయగలవాడు. ఆయన చాలాసార్లు నన్ను ఆశీర్వదించాడు. అలాగే ఈసారి కూడా దేవుడు నన్ను కరుణించాడు. తిరిగి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గాయం నుంచి కోలుకొనే సమయంలో నా తల్లిదండ్రులు, కుటుంబం, అందరూ నాకు మద్దతుగా నిలిచారు' అని పంత్ అన్నాడు. 'నేను నా నియంత్రణలో ఉన్న విషయాల మీదే దృష్టిపెట్టగలను. అదృష్టం అనేది మన చేతుల్లో ఉండదు. కాబట్టి నేను దాని గురించి ఆలోచించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. మనకు నచ్చే పనులనే చేస్తూ ఉండాలి. ఏ పని చేసినా ఆస్వాదిస్తూ చేయాలి. దానికోసం 100 శాతం ఎఫర్ట్స్ పెట్టాలి' అని రిషభ్ పంత్ పేర్కొన్నాడు.

# ఐపిఎల్ వేలంపై ఉత్కంఠకు తెర

**అబుదాబి వేదికగా డిసెంబర్ 16న వేలం**

**న్యూఢిల్లీ,నవంబర్13:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రిటెన్షన్ గడువుకు ముందే వేలం తేదీ, వేదికలు ఖరారయ్యాయి. ఊహించినట్టుగానే ఈసారి కూడా గల్ఫ్ దేశంలోనే యాక్షన్‌కు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం తెలిపింది. గత రెండు సీజన్లకు విదేశాల్లోనే వేలం పాట నిర్వహించారు. ఈసారి కూడా అదే ఆనవాయితీని కొనసాగించింది ఐపీఎల్ కార్యవర్గం. ఫ్రాంచైజీ యజమానులు సైతం ఓకే అనడంతో అబుదాబీలో డిసెంబర్ 16వ తేదిన క్రికెటర్లపై నోట్ల వర్షం కురువనుంది. పదిహేడో సీజన్ వేలం దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిగాయి. 19వ సీజన్ మినీ వేలం అబుధాబీలో నిర్వహిస్తారనే వార్తలు వినిపించాయి. ఇదే వేదికను ఖరారు చేసిన విషయాన్నిముందుగానే ఫ్రాంచైజీ యజమానులకు నిర్వాహకులు చెప్పారు. అయితే.. ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ లేదా




బీసీసీఐ అధికారికంగా ప్రకటన చేయడమే తరువాయి అనుకుంటుండా.. డేట్, వెన్యూ ఫిక్స్ అనే వార్త వచ్చేసింది. నవంబర్ 15 సాయంత్ర వరకూ రిటెన్షన్ జాబితాను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంది. ఐపీఎల్ వేలం తేదీ రావడంతో రికార్డు ధర పలికేదుఎవరు ఏ జట్టు ఎవరిని కొటుంది ఎవరిని వదిలేస్తుంది అనే చర్చలు జోరందుకోనున్నాయి. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు కసరత్తు షురూ చేయనున్నాయి. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక ధర పలుకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్, అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ కొనగా.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది. ఈసారి వెంకటేశ్‌ను కోల్‌కతా వదులుకోవడం ఖాయమని తెలుస్తోంది. అలానే.. పలువురు స్టార్ ఆటగాళ్లు కూడా వేలంలోకి వచ్చే అవకాశముంది.

# కెకెఆర్ అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్

**● జట్టుతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి**



**కోల్‌కతా,నవంబర్13:** ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కేకేఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కేకేఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరఫున 59 టెస్టులు, 190 వన్డేలు, 58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్లు పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు. 2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది. ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది. అయితే, ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.. కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది. కేకేఆర్ గత సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది.

# చెలరేగిపోతున్న లక్ష్యసేన్

**● సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు**



**టోక్యో,నవంబర్13:** ఈ సీజన్‌లో చెలరేగిపోతున్న లక్ష్యసేన్ జపాన్‌లో తనఫామ్ చూపిస్తున్నాడు. కుమమొటో మాస్టర్స్ లో క్వార్టర్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో అతడు సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు చేశాడు. మరో భారత ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ కథ రెండో రౌండ్‌లోనే ముగిసింది. వరుస సెట్లలో విఫలమైన అతడు చేతిలో కంగుతిన్నాడు. క్వార్టర్స్‌లో అడుగుపెట్టడం ద్వారా పురుషుల సింగిల్స్‌లో భారత పతకం ఆశలను లక్ష్యసేన్ సజీవంగా ఉంచాడు. ఏడోసీడ్ అయిన లక్ష్యసేన్ కుమమొటో మాస్టర్స్‌లో తన తడాఖా చూపించాడు. తొలి రౌండ్ నుంచి దుమ్మురేపుతున్న భారత షట్లర్ ప్రీ క్వార్టర్స్‌లో జియా హెంగ్ జాసన్( సింగపూర్)ను మట్టికరిపించాడు. 39 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు సేన్. తొలి సెట్‌ను 21-13తో అలవోకగా గెలుచుకున్న అతడు.. రెండో సెట్‌ను సైతం 21-11తో సొంతం చేసుకున్నాడు. సెమీస్ బెర్తు కోసం 2021 వరల్డ్ ఛాంపియన్ లేహ్ కీన్ యెవ్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.

# కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్

**● సత్తా చాటుతామన్న స్పిన్నర్ కేశవమహరాజ్**

**న్యూఢిల్లీ,నవంబర్13:**ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. కోల్‌కతా వేదికగా భారత్, దక్షిణాఫ్రికాల మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14న, గువాహటి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22న ప్రారంభం కానున్నాయి. దక్షిణాఫ్రికా గత 15 సంవత్సరాలుగా భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. ఇటీవల ఆ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. టెస్ట్ సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది. ఈనేపథ్యంలో భారత్‌లో ఎలాగైనా సత్తా చాటాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోందని, ఆ జట్టు కీలక స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అంటున్నాడు. 'భారత్‌లో భారత్‌ను ఓడించాలని మేమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మాకు తెలుసు.. ఈ టూర్ చాలా కఠినమైనదని. భారత్‌లో ఆడటం మాకు పెద్ద పరీక్షే. అయినా మమ్మల్ని మేం నిరూపించుకోవడానికి ఇదో అద్భుత అవకాశం. పాకిస్థాన్‌లో ఉన్నట్లుగా ఇక్కడ పూర్తి స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ ఉంటుందని నేను



అనుకోవడం లేదు. భారత్‌లో మంచి పిచ్‌లుంటాయి. ఆట సాగుతున్నకొద్దీ వాటి స్వభావాలు మారుతుండొచ్చు' అని కేశవ్ మహరాజ్ అన్నాడు. 'వెస్టిండీస్ సిరీస్‌లో కూడా మంచి పిచ్‌ల మీదే మ్యాచ్‌లు జరిగాయి. ఆట నాలుగు నుంచి అయిదు రోజుల వరకు సాగింది. అలాగే టీమ్ఇండియా అద్భుతమైన జట్టు. వారు క్రికెట్‌లో ఎంతో దూరం ప్రయాణించారు. వెస్టిండీస్ సిరీస్‌ను చూసి.. ఇప్పుడు కూడా మంచి పిచ్‌లే ఉంటాయనుకుంటున్నా' అని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. 'అలాగే మేం పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్ స్ఫూర్తితో భారత్‌లో అడుగుపెట్టాం. టాస్‌తో సంబంధం లేకుండా మేం విజయం కోసం పోరాడాం. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎలాంటి పోరాటపటిమ కనబరిచామో.. ఇప్పుడు కూడా అదే తోవలో ముందుకుసాగుతున్నాం' అని కేశవ్ మహరాజ్ పేర్కొన్నాడు.

# టెస్ట్ ఫార్మాట్ అంటేనూ ఇష్టం

**- మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్**

**చెన్నై,నవంబర్13:** తొలిసారిగా.. మహిళల వన్డే ప్రపంచకప్‌ను టీమ్ఇండియా ఇటీవలే సొంతం చేసుకున్నది. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించింది.ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ కౌర్‌ను చెన్నైలోని ఓ స్కూలు యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో వారు ఆమెను 'విరాట్ కోహ్లీ .. ఎంఎస్ ధోని .. వీరిలో మీ ఫేవరెట్ ఎవరు' అని ప్రశ్నించారు. దానికి ఆమె 'ఎంఎస్ ధోని నా ఫేవరెట్ క్రికెటర్' అని బదులిచ్చింది. అలాగే తనకు టీమ్ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్ఫూర్తిదాయకమని వెల్లడించింది. 'ఏ ఫార్మాట్ క్రికెట్ అంటే ఇష్టం' అని విద్యార్థులు మరో ప్రశ్న సంధించారు. 'నాకు టెస్ట్ ఫార్మాట్ అంటే ఇష్టం' అని హర్మన్ సమధానమిచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదగడానికి, బాలికలు కష్టపడాలని సూచించింది. ఉమెన్స్ క్రికెట్ పురోగతిపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. 'ప్రస్తుతం ప్రజలు క్రికెట్ గురించే మాట్లాడుతున్నారు. వారు మహిళల క్రికెట్, పురుషుల క్రికెట్ అంటూ.. లింగభేదం చూపించడం లేదు. ఇది ఎంతో ఆనందదాయకమైన పరిణామం. అలాగే క్రికెట్ చూస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది. స్టేడియాలు కూడా జనాలతో నిండిపోతున్నాయి. ఇది గర్వించదగ్గ విషయం' అని హర్మన్ ప్రీత్‌కౌర్ ఆనందం వ్యక్తంచేశారు. మహిళల వన్డే వరల్డ్‌కప్



ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై టీమ్ఇండియా 52 పరుగులతో గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో షెఫాలీవర్మ అటు బ్యాట్‌తోనూ, ఇటు బాల్‌తోనూ రాణించింది. బ్యాటింగ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసిన ఆమె, బౌలింగ్‌లో కీలకమైన సమయంలో 2 వికెట్లు తీసి టీమ్ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించింది. అనూహ్యంగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు దింపిన హర్మన్ ప్రీత్ కౌర్.. కెప్టెన్సీలో తన అభిమాన క్రికెటర్ ఎంఎస్ ధోని బాటలోనే నడిచి ప్రత్యర్థులను విస్మయానికి గురి చేసింది. ఈ టోర్నీలో హర్మన్ అటు బ్యాటర్‌గానూ, ఇటు కెప్టెన్‌గానూ రాణించింది.

## విద్యా వ్యవస్థ చచ్చిపోయింది..

# విద్యార్థులారా మేల్కొనండి

## : ఏఐపై ఆర్జీవీ సంచలన ట్వీట్



వివాదాలకు, సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో స్పందించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) విప్లవం నేపథ్యంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ పూర్తిగా "చనిపోయింది" అంటూ ఆయన చేసిన ఓ ట్వీట్ సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. "విద్యార్థులారా మేల్కొండి.. ఏఐ విప్లవం ముందు విద్య చచ్చిపోయింది" అని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.ప్రస్తుత విద్యా విధానం పూర్తిగా కాలం చెల్లినదని, దానిపై పునరాలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వర్మ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేవలం జ్ఞాపకశక్తిపై ఆధారపడిన చదువులకు ఇక విలువ ఉండదని స్పష్టం చేశారు. "ఒకే ఒక్క క్లిక్‌తో లక్షల కేసులను విశ్లేషించి ఏఐ చికిత్స సూచించగలిగినప్పుడు, విద్యార్థులు పదేళ్ల పాటు విషయాలను గుర్తుపెట్టుకోవడానికి ఎందుకు సమయం వృథా చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.భవిష్యత్ తరాల విద్య పుస్తకాల్లోని సమాచారాన్ని బట్టీ పట్టడం కాదని, ఏఐ పరికరాలను సృజనాత్మకంగా ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడంలోనే ఉందని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలు, విద్యా బోర్డులు మారే వరకు ఏఐ వేచి చూడదని, మార్పును అందిపుచ్చుకోలేని వ్యవస్థలను అది చెరిపేస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాలలు సైతం తమ బోధన పద్ధతులను మార్చుకుని, పరీక్షల్లో ఏఐని ఒక సహాయక సాధనంగా అనుమతించాలని సూచించడం గమనార్హం."ఏఐ మిమ్మల్ని చంపదు, కేవలం పట్టించుకోదు" అని వ్యాఖ్యానించిన వర్మ, "ఏఐని వాడలేని వారు భవిష్యత్తులో ఏఐ చేతనే వాడబడతారు" అంటూ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ప్రస్తుతం ఆర్జీవీ చేసిన ఈ వ్యాఖ్యలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య విస్తృత చర్చకు దారి తీశాయి. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావాలనే దానిపై కొత్త ఆలోచనలకు ఈ ట్వీట్ తెరలేపింది.

# పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి

## : కాజోల్ సంచలన వ్యాఖ్యలు



సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ వివాహ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. పెళ్లికి కూడా ఓ 'ఎక్స్‌పైరీ డేట్' (గడువు తేదీ), 'రెన్యువల్ ఆప్షన్' (పునరుద్ధరణ అవకాశం) ఉండాలని ఆమె పేర్కొనడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా 26 ఏళ్లుగా వైవాహిక బంధంలో కొనసాగుతున్న ఆమె ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం హాట్ టాపిక్‌గా మారింది.వివరాల్లోకి వెళితే.. ట్వింకిల్ ఖన్నా, కాజోల్ కలిసి నిర్వహిస్తున్న 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' అనే సెలబ్రిటీ టాక్ షో తాజా ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్వింకిల్ ఖన్నా "వివాహానికి గడువు తేదీ, రెన్యువల్ ఆప్షన్ ఉండాలా?" అని ప్రశ్నించారు. దీనికి విక్కీ, కృతి, ట్వింకిల్ 'వద్దు' అని చెబుతూ రెడ్ జోన్‌లో నిలబడగా, కాజోల్ మాత్రం 'అవును' అంటూ గ్రీన్ జోన్‌లోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు.వెంటనే ట్వింకిల్ ఖన్నా సరదాగా "అది పెళ్లి.. వాషింగ్ మెషీన్ కాదు కదా!" అని చమత్కరించారు. దీనికి కాజోల్ బదులిస్తూ, "నేను నిజంగానే అలా అనుకుంటున్నాను. మనం సరైన సమయంలో సరైన వ్యక్తినే పెళ్లి చేసుకుంటామని ఎవరు హామీ ఇస్తారు? గడువు ఉంటే ఎక్కువ కాలం బాధపడాల్సిన అవసరం ఉండదు. అలాగే, రెన్యువల్ ఆప్షన్ ఉంటే ఆ బంధానికి కొత్త అర్థం వస్తుంది" అని తన అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించారు.అదే షోలో "డబ్బుతో ఆనందాన్ని కొనుగోలు చేయవచ్చా?" అనే మరో ప్రశ్న రాగా... కాజోల్ 'లేదు' అని సమాధానమిచ్చారు. "డబ్బు ఎక్కువగా ఉండటం వల్ల కొన్నిసార్లు నిజమైన సంతోషాన్ని అర్థం చేసుకునే అవకాశం కూడా కోల్పోతాం" అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమం చివర్లో ట్వింకిల్ సరదాగా "బెస్ట్ ఫ్రెండ్స్ ఒకరి మాజీలతో డేటింగ్ చేయకూడదు" అని కాజోల్‌ను ఆటపట్టించగా, ఆమె నవ్వుతూ "నోరు మూయ్!" అంటూ స్నేహపూర్వకంగా హెచ్చరించారు. వీరి మధ్య జరిగిన ఈ సంభాషణ నెట్టింట వైరల్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోకు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, ఆమిర్ ఖాన్, అలియా భట్ వంటి ప్రముఖులు రాబోయే ఎపిసోడ్‌లలో పాల్గొననున్నారు.

# పాసులు ఉన్నవారే రండి..

## 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌కు వారికి నో ఎంట్రీ: రాజమౌళి

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌పై కీలక ప్రకటన చేశారు. ఇది అందరికీ ప్రవేశం ఉండే ఓపెన్ ఈవెంట్ కాదని, కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు. ఈవెంట్ భద్రతా ఏర్పాట్లు, నిబంధనలపై గురువారం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఈవెంట్ విజయవంతం కావాలంటే అభిమానుల సహకారం ఎంతో అవసరమని రాజమౌళి పేర్కొన్నారు. "ఈవెంట్‌కు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు చాలా కఠినమైన సూచనలు జారీ చేశారు. దయచేసి అందరూ సహకరించాలి. ఇది ఓపెన్ ఈవెంట్ కాదు. కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే లోపలికి రావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

కొందరు ఆన్‌లైన్‌లో పాసులు విక్రయిస్తున్నారని, ఇది ఓపెన్ ఈవెంట్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని అస్సలు



నమ్మవద్దని రాజమౌళి తెలిపారు.

ఈవెంట్ వేదిక వద్దకు చేరుకునే మార్గాల గురించి కూడా ఆయన వివరించారు. "మీ పాసులపై క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి. వాటిని స్కాన్ చేస్తే, వేర్వేరు ప్రాంతాల నుంచి వేదిక వద్దకు ఎలా చేరుకోవాలో స్పష్టమైన వీడియోల రూపంలో సూచనలు లభిస్తాయి" అని తెలిపారు. దారిపొడవునా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో పోలీసులు ఈసారి భద్రత విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, ఇది మనందరి భద్రత కోసమేనని రాజమౌళి అన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా 18 ఏళ్లలోపు పిల్లలకు, వృద్ధులకు ఈవెంట్‌కు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారని, కాబట్టి వారు ఇళ్ల వద్ద నుంచే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎల్లుండి జరగనున్న ఈ 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. దాదాపు 50,000 మందికి పైగా అభిమానులు ఒకేచోట హాజరుకానుండటంతో భారత సినీ చరిత్రలోనే ఇది అతిపెద్ద లైవ్ ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలవనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేజ్, స్క్రీన్ (100 అడుగుల ఎత్తు, 130 అడుగుల వెడల్పు) ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తుండటం విశేషం.

# 'సంతాన ప్రాప్తిరస్తు'

## హిట్ ఖాయం అంటున్న మేకర్స్





ఈ మధ్యకాలంలో టాలీవుడ్‌లో చిన్న సినిమాల హవా నడుస్తోంది. 'కోర్ట్', 'లిటిల్ హార్ట్స్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. గత వారం విడుదలైన 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో' కూడా సానుకూల స్పందన తెచ్చుకుంది. ఇదే కోవలో, ఈ వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'సంతాన ప్రాప్తిరస్తు' కూడా ఆ జాబితాలో చేరేలా కనిపిస్తోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ ఆడియన్స్ లో మంచి హైప్ తెచ్చుకుంది. మేల్ ఫెర్టిలిటీ పాయింట్ తో రూపుదిద్దుకున్న ఈ చిత్రం తప్పకుండా ప్రజాదరణ పొందుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో ఓ ఆసక్తికరమైన కథాంశాన్ని ఎంచుకున్నారు. పిల్లలు కలగడం కోసం ప్రయత్నిస్తున్న ఓ జంట, భర్తకు స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటంతో ఎదుర్కొనే సమస్యల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ వినోదాత్మకంగా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విభిన్నమైన పాయింట్‌తో రాబోతున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌పై మంచి అంచనాలే ఉన్నాయి.

సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మధుర శ్రీధర్ రెడ్డి నిర్మించారు. వెన్నెల కిశోర్, తరుణ్ భాస్కర్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ శుక్రవారం (నవంబర్ 14) థియేటర్లలో విడుదల కానుంది.

# దర్శకత్వం చేస్తానంటున్న రానా



నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.

## దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.



## ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు



చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది.

ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613